నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
శుక్రవారం 9 జనవరి 2026
పేజీలు 8



## చేపల చెరువుల్లో కోళ్ల వ్యర్థాలు వాస్తవమే

'సూర్య' కథనానికి స్పందించిన మత్స్యశాఖ అధికారులు

గ్రామంలోని చెరువులను పరిశీలించిన ఎఫ్‌డిఏ

ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్టు వెల్లడి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉమా మహేశ్వరపురంలోని చెరువుల్లో కోళ్ల వ్యర్థాలతో చేపలు పెంచుతున్నారు. దీనిపై 'నేటి దినపత్రిక సూర్య' జ జిల్లా ఎడిషన్‌లో 'ఫిర్యాదులులొచ్చినా.. మాకేంటి భయం' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా మత్స్యశాఖ అధికారులు విచారణకు ఆదేశించారు. గ్రామంలోని చెరువులను దర్శి ఎఫ్.డి.ఎ రమేష్ శుక్రవారం పరిశీలించారు. నాలుగు చెరువుల్లో కోళ్ల వ్యర్థాలు ఉన్న మాట వాస్తవమేనని జిల్లా అధికారులకు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ రామరాజు పాల్గొన్నారు.





## పాలనలో వేగం.. పోలీసింగ్‌లో దూకుడు

# నో కాంప్రమైజ్!!

జిల్లాలో పరిపాలన, శాంతి భద్రతలు పరస్పర పూరకంగా ముందుకు సాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ రాజాబాబు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మధ్య ఉన్న సమన్వయం జిల్లా యంత్రాంగానికి కీలక బలంగా మారింది. అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగాలంటే ప్రశాంత వాతావరణం అవసరమన్న అంశంపై ఇద్దరూ ఒకే దృక్పథంతో పనిచేస్తున్నారు. ప్రజలకు చేరువయ్యే పాలనే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచారు. పరిపాలనకు, ప్రజా భద్రతకు కొత్త దిశ చూపిస్తున్నారు. ప్రజా సమస్యలపై తక్షణ స్పందన, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ, అధికార యంత్రాంగంలో క్రమశిక్షణతో కలెక్టర్, ఎస్పీ జోడీ జిల్లా పరిపాలనకు గట్టి ముద్ర వేస్తోంది. కలెక్టర్ రాజాబాబు నేతృత్వంలో సంక్షేమ పథకాల అమలులో వేగం పెరిగింది. భూ సమస్యలు, రెవెన్యూ ఫిర్యాదులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టితో ప్రజలకు నేరుగా పాలన చేరువవుతోంది. ఇదే సమయంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు నేతృత్వంలో శాంతి భద్రతలు మరింత బలపడ్డాయి. నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, గంజాయి, అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. పోలీసింగ్‌లో టెక్నాలజీ వినియోగం, ప్రజలతో స్నేహపూర్వక వ్యవహారం ద్వారా పోలీస్ శాఖపై నమ్మకం పెరుగుతోంది.

- కలెక్టర్, ఎస్పీ సమన్వయంతో పరిపాలనలో వేగం
- అభివృద్ధికి గ్రీన్‌సిగ్నల్.. అక్రమాలకు రెడ్ కార్డ్
- పరిపాలనలో స్థిరత్వం.. ప్రజల్లో విశ్వాసం
- ప్రజలకు నమ్మకాన్ని పెంచుతున్న జిల్లా యంత్రాంగం
- సమన్వయంతో పనిచేస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

సూర్యప్రతినిధి, ఒంగోలు

జిల్లాలో పరిపాలన, శాంతి భద్రతలు పరస్పర పూరకంగా ముందుకు సాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ రాజాబాబు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మధ్య ఉన్న సమన్వయం జిల్లా యంత్రాంగానికి కీలక బలంగా మారింది. అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగాలంటే ప్రశాంత వాతావరణం అవసరమన్న అంశంపై ఇద్దరూ ఒకే దృక్పథంతో పనిచేస్తున్నారు.

జిల్లా కలెక్టర్, ఎస్పీ సమన్వయంతో సమస్యల పరిష్కారంలో వేగం పెరగడం జిల్లా ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది. అభివృద్ధి, భద్రత అనే రెండు మూలస్థంభాలపై ప్రకాశం జిల్లా ముందుకు సాగుతోందన్న భావన ప్రజల్లో బలపడుతోంది. సంక్షేమ పథకాల అమలులో వేగం, రెవెన్యూ సమస్యల పరిష్కారంలో స్పష్టత కనిపిస్తోంది. గడువులోగా పనులు పూర్తి చేయాలన్న దిశగా అధికారులు బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ సూచిస్తున్నారు. మరోవైపు నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, అక్రమ కార్యకలాపాలపై కట్టుదిట్టు చర్యలతో జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. పాలన, పోలీసింగ్ మధ్య సమన్వయం బలపడటంతో సమస్యల పరిష్కారంలో వేగం పెరిగిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అభివృద్ధి, భద్రత రెండింటికీ సమ ప్రాధాన్యం ఇస్తూ ప్రకాశం జిల్లా స్థిరంగా ముందుకు సాగుతోంది.

### కలెక్టర్ నేతృత్వంలో...

కలెక్టర్ రాజాబాబు నేతృత్వంలో రెవెన్యూ, అభివృద్ధి శాఖల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. భూ సమస్యలు, అర్జీల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలుపై నిరంతర సమీక్షలు నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అధికారుల మిగతా 6లో



## ఐడిఎస్‌ఎంటి ప్లాట్ల వేలానికి అనుమతులు ఇవ్వండి

ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి నిధులివ్వండి

టిడ్కో గృహాల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోండి

మున్సిపల్ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, సిడిఎంఏకు ఎంపి మాగుంట, మేయర్ గంగాడ సుజాత వినతి



## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం

## ఉలిచి అభివృద్ధికి కృషి చేస్తా

గ్రామ అభివృద్ధిలో దాతల సహకారం అభినందనీయం

జడ్పీ పాఠశాలలో నూతన ముఖద్వారం, ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు మండల పరిధిలోని ఉలిచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి పనులును ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు ప్రారంభించారు. పొగాకు సమాఖ్య మాజీ అధ్యక్షులు చుంచు శేషయ్య రూ.3.60 లక్ష్యంతో నిర్మించిన ముఖ ద్వారాన్ని, సూర్యశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ చల్లా సత్యసతీష్ రూ.80 వేలతో నిర్మించిన మంచి నీటి ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా



జరిగిన సభకు పొగాకు సమాఖ్య మాజీ అధ్యక్షుడు చుంచు శేషయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఉలిచి ఉన్నత పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించటం చాలా మిగతా 6లో

## అంగట్లో అమ్మకానికి బియిడి సర్టిఫికెట్లు

లక్ష కొట్టు చేతపట్టు

దర్శిలో యథేచ్ఛగా వ్యాపారం

బోధన లేకుండానే పరీక్షలకు హాజరు

నిద్రవస్థలో ఉన్నత విద్యామండలి

గగ్గోలు పెడుతున్న విద్యా సంఘాలు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో బీఈడీ కళాశాల వ్యాపారాల పరంపర యాథేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. ఎలాంటి బోధనలు లేకుండానే విద్యార్థులు పరీక్షలకు హాజరై ఉత్తీర్ణుల సర్టిఫికెట్లు పొందుతున్నారు. బీఈడీ కళాశాల యాజమాన్యం వద్ద యూనివర్సిటీ అధికారులు ముడుపులు తీసుకుని అండదండలు అందిస్తున్నారు. బీఈడీ కళాశాల యాజమాన్యాలపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంపై విమర్శలకు తావిస్తోంది. దర్శిలో 17 బిఈడి కళాశాలలున్నాయి. ఒక్కో కళాశాలలో 100 మంది పైనే విద్యార్థులున్నారు. ఏ ఒక్క రోజైనా మిగతా 6లో

# మోటార్ వాహనాల కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

చీరాలలోని మోటార్ వాహనాల తనిఖీ అధికారి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఉద్దేశాలకు అనుగుణంగా యంత్రాంగం పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి వచ్చిందని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఆన్ లైన్ ద్వారా అందుబాటులోకి వచ్చిన సేవలు వివరాలు ఉంచాలన్నారు. వాహన పోర్టల్, సారధి పోర్టల్ లో అందుతున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం భావించినట్లుగా ప్రజలకు సక్రమమైన పద్ధతిలో సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వాహనాల తనిఖీ అధికారి కార్యాలయం చీరాలలో రెండేళ్లుగా కొనసాగుతుండగా, ఇప్పటి



వరకు 2001 రిజిస్ట్రేషన్లు అయ్యాయన్నారు. ఆరుగురు సిబ్బంది ఉండగా, వారి హాజరు పట్టికను పరిశీలించారు. బయోమెట్రిక్ యంత్రాన్ని ఎందుకు వినియోగించడం లేదని ప్రశ్నించారు. ఆన్ లైన్ హాజరుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఎల్ ఎల్ ఆర్, లైసెన్సుల స్వీకరణ దరఖాస్తులు, జారీ విధానాన్ని కలెక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. వాహన పోర్టల్, సారధి పోర్టల్స్ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున 15 మంది లైసెన్స్ కొరకు వస్తున్నారని చీరాల మోటార్ వాహనాల తనిఖీ అధికారి కె.రవికుమార్ ఆయన దృష్టికి తెచ్చారు. 378 వాహనాల లైసెన్సులు రెన్యువల్ పొందడానికి ఆన్ లైన్ లో రాగా ఇప్పటికీ పెండింగ్ లో ఉండడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే పరిశీలించి మంజూరు చేయాలని ఆదేశించారు. డ్రైవింగ్ పరీక్షల కొరకు ట్రాక్ ఏర్పా టు చేయాలని, కార్యాలయం సొంత భవనంను కేటాయించాలని ఎం వి ఐ కె.రవికుమార్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. చీరాల తనిఖీలకు కలెక్టర్ వచ్చి నట్లు సమాచారం అందుకున్న చీరాల ఆర్డీవో టి.చంద్రశేఖర్ హుటాహుటినా అక్కడకు చేరుకు న్నారు. ఆయన వెంట చీరాల తహసిల్దార్ గోపాలకృష్ణ ఉన్నారు.



## వేటపాలెం రూరల్‌లో విద్యుత్తు శాఖ దాడులు

### 2540 సర్వీసుల తనిఖీ - రూ.8.84 లక్షల జరిమానా

వేటపాలెంమేజర్‌న్యూస్ : వేటపాలెం రూరల్ సెక్షన్ పరిధిలో చీరాల డివిజన్ ఆపరేషన్ ఈఈ కే. జాన్ థామస్ ఆధ్వర్యంలో విద్యుత్ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 42 బృందాలుగా ఏర్పడిన విద్యుత్ సిబ్బంది మొత్తం 2540 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేశారు. తనిఖీల్లో అధిక లోడ్ వినియోగానికి సంబంధించి 39 కేసులు, మాల్ ప్రాక్టీస్‌కు సంబంధించిన 6 కేసులు నమోదు చేసినట్లు ఈఈ తెలిపారు. వీటికి గాను మొత్తం రూ.8,84,300 జరిమానా విధించినట్లు వెల్లడించారు.విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈఈ హెచ్చరించారు. భవిష్యత్తులోనూ విద్యుత్ చౌర్యం నివారణకు దాడులు కొనసాగుతాయని తెలిపారు.ఈ దాడుల్లో వేటపాలెం డీఈఈ పి. శ్రీనివాసరావు, చీరాల డీఈఈ బి. హరి ప్రసాద్ రావు, పర్చూరు డీఈఈ జె. శ్రీనివాసులు, వేటపాలెం రూరల్ ఏఈఈ వి. భాస్కరరావు, చీరాల డివిజన్ ఏఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధి పథకంపై సామాజిక తనిఖీ గ్రామసభ

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా పుల్లలచెరువు మం డలం పుల్లలచెరువు గ్రామ సచివాలయం నందు ఉపాధి హామీ పథకంపై 16వ విడత సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించడం జరిగిందని మొత్తం 1734 మంది జాబ్ కార్డు దారులకు పని కల్పించారని ఇందులో 19 జాబ్ కార్డులు 100 రోజులు పని పూర్తి అయినవి అని ఆయన తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందం పరిశీలించడం జరిగింది. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులను గుర్తించి మొత్తం 107 పనులకు గాను 2 కోట్ల రూపాయలు పైన వేతన దారులకు చెల్లించడం జరిగింది అని డిఆర్పి వెంకటేశ్వర్లు నాయక్ తెలియజేశాడు. గుర్తించిన అంశాలు డీఆర్పీ డి.వెంకటేశ్వర్లు నాయక్ చదివి వినిపించారు. ఈ గ్రామ సభలో సర్పంచ్ బడిపాటి ఓబులేసు, పుల్లలచెరువు-1 ఎంపిటిసి మేడికొండ రాధాక్రిష్ణ, ఏపీవో పి.మోషే, ఈసి శివ, టిఎ రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లిఖార్జున, గ్రామ పెద్దలు, ఉపాధి వేతనదారులు పాల్గొన్నారు.



## జీవన ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: రైతులు పలు పంటలలో జీవన ఎరువులు ఉపయోగాలు తెలుసుకొని వాటిని సద్విని చేసుకొని లాభసాటి వ్యవసాయం చేసుకోవాలని కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు రామ్మోహన్రావు పేర్కొన్నారు. మండలంలోని కాకుటూరివారిపాలెం గ్రామంలో గురువారం ఒంగోలు జిల్లా వనరుల కేంద్రం ద్వారా పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణ రెండో రోజు కార్యక్రమం జరిగింది. ఆయన పాల్గొని మాట్లాడుతూ ద్రవ రూపంలో ఉండే భాస్వరపు ఎరువుఫా స్పో బ్యాక్టీరియల్ ఇనాక్యులేంట్ ను ఎకరానికి 300 నుండి 500 మిల్లి లీటర్లు కల్చర్ను పశువులు ఎరువుతో కలుపుకొని నాటిన వారం రోజులలోపు పొలంలో చల్లుకో వాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. యుగం ధర్ రెడ్డి, గ్రామ సహాయకులు మెహరన్నిసా, కృష్ణ, దివ్య, రైతులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్టు

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు లో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు ట్రైనింగ్ ఎస్ఐ తులసి శ్రీనివాసరావు తెలిపారు.గురువారం శ్రీనివాసరావు మాట్లాడుతూ కొల్లూరు లోని బ్రహ్మంగారి గుడి వద్ద పేకాట ఆడుతున్న సమాచారం రావడంతో తమ సిబ్బందితో దాడి చేశారన్నారు.ఈ దాడిలో 5 గురు వ్యక్తులు, 5 మొబైల్స్, రూ.18,423 ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ట్రైనీ ఎస్ఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టు హాజరు శ్రీనివాసరావు తెలిపారు.

## పుట్టంరాజుకు 'విశిష్ట వ్యక్తి' పురస్కారం అందజేత

అద్దంకి, మేజర్‌న్యూస్: శృంగేరి శంకరమఠంలో పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తికి విశిష్టవ్యక్తి పురస్కారం గురువారం అందజేశారు. గాయత్రీ పరివారక సత్సంగ్, సంస్కృత సంధ్యా, సద్గురు కళాసమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ వార్షికోత్సవ



కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ కవి, గజల్ రచయిత, గాయకుడు, సాహిత్యసేవా దురంధరులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి కి విశిష్టవ్యక్తి పురస్కారం ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి డా. పోపూరి గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వాలిచర్ల బలరామ్ గాయత్రీ పరివారక సత్సంగ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను విశేషంగా ప్రశంసిస్తూ, సంస్థ సేవలను అభినందించారు. తొలుత పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి త్యాగరాజ స్వామి జీవిత విశేషాలు, స్వామివారి ఆరాధనోత్సవ ప్రాముఖ్యతను సభకు వివరించారు. ప్రముఖ పద్యకవి డా. చేరెడ్డి మస్తాన్ రెడ్డి, రెంటాల నరసింహారావు లు పుట్టంరాజుకు పద్యాశీస్సులు అందించారు. కె.వి.కె. నాగరాజు, కొండముది ధర్మారావు, శ్రీ వాలిచర్ల బలరామ్ తదితర ప్రముఖులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తిని ఘనంగా సన్మానించారు. అనంతరం పుట్టంరాజు గజల్ ప్రాముఖ్యతను వివరిస్తూ తాను రచించిన గజళ్ళను ఆలపించి సభను రంజింపజేశారు. కార్యక్రమంలో చుండి నాగేశ్వరరావు, భాగి రామసుబ్బారావు, ఐ.వి. ఆంజనేయులు, మలాది శ్రీనివాసరావు, కె.వి. పోలిరెడ్డి, జి. శంకర్, పి యల్వీ .నరసింహారావు, కె. పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాటిచెర్ల మోటు వద్ద కడప అమరావతి రాష్ట్రీయ రహదారిపై స్థానిక సీఐ రామకోటయ్య ఎస్సై నాగరాజులు రోడ్డు ప్రమాదాలపై రోడ్ సేఫ్టీ వారియర్స్ మరియు ప్రజలతో కలిపి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామకోటయ్య మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు తప్పక హెల్మెట్లు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వరాదని తెలియజేయడం జరిగింది. అలాగే గేదెలను పెంచేవారు ఇష్టానుసారంగా రాత్రి పూట వదిలి వేయడం కారణంగా అవి రోడ్లపై తిరిగి వాహన చోదకుల లైట్లకు కనిపియక ప్రమాదాలు జరుగుతున్నాయని, కావున పశు పోషకులు వాటిని రాత్రి పూట వదలకుండా



భద్రంగా పశువుల దొడ్డిలో కట్టి వేసి ఉంచాలని తెలియజేశారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను నివారించడానికి రోడ్ సేఫ్టీ వారి యర్స్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం రోడ్డు సేఫ్టీ సూచన బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక రోడ్ సేఫ్టీ వారియర్స్, ప్రజలు, వాహన చోదకులు పాల్గొన్నారు.

## 75వ శ్రీరామ నామస్మరణ కోటి మహోత్సవాలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయతీ అద్దెపల్లి గ్రామంలో శ్రీరామ నామ క్షేత్రం లో 75వ శ్రీరామ నామ స్మరణ కోటి వజ్రోత్సవ మహోత్సవాలు గురువారం నాటికి ఐదవ రోజుకు చేరాయి.ఉదయం గం 4 లకు జై మార్కండేయ భజన భక్త సమాజం ఆర్గనైజర్ వంగర వీరాంజనేయులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రభాత సేవ నిర్వహించారు.గం 7లకు శ్రీ కోదండరామ ప్రభువు వారికి సహస్ర నామార్చిన పూజ భవన నిర్మాణం విరాళం ఇచ్చిన దాతలకు గోత్రనామాలతో స్వామివారికి పూజలు జరిగాయి.గం 8.లకు శ్రీరామ యజ్ఞాన్ని జరిపారు.యజ్ఞంలో మాం ేపల్లి జగదీష్ ..గాయత్రి బట్టు నాంచారయ్య, పద్మ



బిట్ర శివప్రసాద్..శ్రీదేవి దంపతులు, లక్క రాజు రాధాకృష్ణమూర్తి కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. అఈ కార్యక్ర మాలను రామనామ క్షేత్రం అధ్యక్షులు కొన్ని పాటి భాస్కరరావు,కాగిత ఆంజనేయులు,వంగర చలమయ్య సిద్ధాంతి తదితరులు పర్యవేక్షించారు.



## జగన్మోహన్‌రెడ్డిని కలిసిన అన్నా రాంబాబు, కృష్ణచైతన్య

**సూర్యప్రతినిధి, మార్కాపురం**

తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన గిద్దలూరు మాజీ శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, తనయుడు అన్నా కృష్ణచైతన్య వారి వెంట, 18, బ్లాక్ ఇంచార్జి సయ్యద్ గఫుర్ కలవడం జరిగింది.



## 16వ రాష్ట్రస్థాయి ఎడ్ల పందేలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని సంక్రాంతి సంబరాల్లో భాగంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాజీ శాసన మండలి సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ సీతారామ లక్ష్మణ హస్మత్ సమేత శ్రీ కోదండ రామాలయం భీమా వారి పాలెం బాపట్ల నేతృత్వంలో 16వ రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన 14-01-2026 న అలపర్తి ఎంక్లేవ్ మచ్చావారిపాలెం రోడ్డులో జరుగుతున్నది. ఈ పోటీలలో ఎడ్ల జతలతో పాల్గొనేవారు రౌతు శ్రీధర్ బాబు( శ్రీను)9963160922, ఆళ్ల శ్రీనివాసరావు 8106374769 సంప్రదించగలరు.



## మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్కే

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నం శివారు ఎక్స్ మిలటరీ కాలనీకి చెందిన శీలం రత్నావల్లి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ గురువారం ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు. కార్యక్రమంలో టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు ఇమ్రా న్ ఖాన్, నాయుడు నరసింహమూర్తి, పేర్లి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు ఉన్నారు.



## అభివృద్ధి పనులు పరిశీలించిన తహసీల్దార్

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిలు శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించమన్నారు. ఈ సందర్భంగా మంత్రులు ప్రారంభించే అభివృద్ధి పనులను గురువారం తహసిల్దార్ రవి నాయక్, ఎస్సై నాగరాజులు గురువారం పరిశీలించారు. గుంటుపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని అద్దంకి బ్రాంచి కాలువపై ప్రారంభించనున్న హై లెవెల్ వంతెన పనులను పరిశీలించారు. నాలుగు రోడ్ల కూడలిలో శంకుస్థాపన చేయనున్న శిలాఫలకం ఏర్పాట్లను కూడా ప్రధానంగా చర్చించారు. క్లస్టర్ ఇంచార్జి మలినీడి గోవిందరావు, మండల పార్టీ అధ్యక్షులు ధూళిపాళ్ల హనుమంతరావు అభివృద్ధి కార్యక్రమాల పనులను పర్యవేక్షిస్తున్నారు.

## ముగిసిన రైతులకు రబీ శిక్షణ తరగతులు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని యం.నిడమనూరు గ్రామంలో గురువారం పిఎం - ఆర్‌కెవివై - డిపిఆర్ రభి రైతులకు రెండో రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి సహకారంతో క్షేత్రస్థాయి ప్రదర్శనకు ఎం నిడమనూరు గ్రామం ప్రదర్శనకు డైరీఫారము దగ్గరకు పశుపోషకులను తీసుకువెళ్లి గడ్డి కత్తిరించే యంత్రాలను చూపించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ రజనీకుమారి మాట్లాడుతూ పశువుల మేతలోని రకాల గురించి, యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. అనంతరం ఆదర్శ పశుపోషకులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. స్థానిక పశు వైద్యాధికారిణి డాక్టర్ వై.ధనలక్ష్మ రైతులకు పశువుల పోషకులకు బలవర్ధక ముందులు, కాల్షియం, లివర్ టానిక్ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశుపోషకులు పాల్గొన్నారు.



## జగన్‌ను కలిసిన పుట్లూరి రవీంద్రారెడ్డి

పామూరు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి మండల కార్యదర్శి పుట్లూరి రవీంద్రారెడ్డి గురువారం తాడేపల్లిలో వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని గౌరవప్రదంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. మండల స్థాయిలో పార్టీ కార్యకలాపాలు గ్రామాల వారీగా పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగినట్లు రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చింతలచెరువు సత్య నారాయణ రెడ్డి, కుమ్మిత రమణారెడ్డి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



మార్టూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసు మేరకు అత్యవసర చికిత్స కొరకు ఎల్ఓసి ద్వారా తనుబొద్దువారిపాలెం గ్రామానికి చెందిన దొడ్డ అంజమ్మకు రూ.84వేలు చెక్కును, పర్చూరు మండలం కొమర్నెనివారిపాలెం గ్రామానికి చెందిన కడమళ్ళ సిలువ కుమారికి 62వేల రూ.చెక్కును చిన్నగంజాం మండలం పెద గంజాం గ్రామానికి చెందిన యల్లావుల విజయ్ 42వేల రూ చెక్కును,చిన్నగంజాం మండలం మున్నంగివారి పాలెం గ్రామానికి చెందిన బోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి రూ.1,96,000 లు చెక్కును ఎమ్మెల్యే ఆదేశాలతో ఏలూరి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను కామేపల్లి హరిబాబు నాయకులు, క్యాంపు కార్యాలయం ప్రతినిధులు అందజేశారు.

# శ్రీనిధి విభాగంలో ఉద్యోగుల పనితీరు అభినందనీయం



కొండేపి, మేజర్‌న్యూస్: స్థానిక డిఆర్‌డిఎ వెలుగు కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ బి.గోపీనాథ్ అధ్యక్షతన గురువారం మండలంలోని సీసీలకు, అన్ని గ్రామ సంఘాల విఓఏలకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శ్రీనిధి జోనల్ డిజిఎమ్ ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో శ్రీనిధి విభాగంలో కొండేపి మండల సిబ్బంది ప్రోగ్రెస్ సంతృప్తికరంగా ఉన్నదని ఆనందం వ్యక్తం చేశారు. మండలానికి 2025-26 ఆర్థిక సంవత్సరానికి 6 కోట్ల నిధులు విడుదల లక్ష్యంగా నిర్దేశించగా ఇప్పటికే 144 గ్రూపులకు 774 మంది సభ్యులకు 6 కోట్ల 20 లక్షల రూపాయలు అందించి వంద శాతంకి మించి సాధించడం జరిగిందని సిబ్బందిని వివోఏలను అభినందించారు. శ్రీనిధి విభాగంలో బాగా పని చేసిన సిసి గోవిందమ్మ, విఓఏలు ఈశ్వరమ్మ, సుస్మిత, బి.కోటేశ్వరమ్మలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈసమావేశంలో సీసీలు డి.మల్లికార్జున రావు, కృష్ణారెడ్డి, గోవిందమ్మ, రామాంజనే యులు, రమణమ్మ, కోటేశ్వరమ్మ, మండలంలోని అన్ని గ్రామ సంఘాల వివోఏలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సంక్రాంతి కోసం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

**ఓఎంసి కమిషనర్ కె.వెంకటేశ్వరరావు**



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: రాబోయే సంక్రాంతి పండుగ దృష్ట్యా నగరంలో స్వచ్ఛ సంక్రాంతి కోసం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు తెలిపారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, మున్సిపల్ ఇంజినీరింగ్, శానిటేషన్ సిబ్బందితో గురువారం ఆయన కార్పొరేషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్ల పక్కన చెత్త కుప్పలు, పిచ్చిమొక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి ఈ ఏడాది నగర ప్రజలంతా స్వచ్ఛ సంక్రాంతి జరుపుకునేలా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ రాంభూపాల్‌రెడ్డి, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, ఇంజినీర్ ఏసయ్య, శానిటరి సూపర్‌వైజర్ పిచ్చయ్య, ఇన్‌స్పెక్టర్ షేక్ బాబ్జీ, అసిస్టెంట్ ఇంజినీర్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

# మాదాలవారిపాలెంలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ



పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే ప్రాజెక్టులో భాగంగా మండలంలోని మాదాలవారిపాలెం గ్రామంలో రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ఘనంగా పంపిణీ చేశారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, రైతులకు రాజముద్రతో కూడిన అధునాతన పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా కందుల విగ్నేష్ రెడ్డి మాట్లాడుతూ పాత పాస్ పుస్తకాలను వెనక్కి తీసుకొని, ఆధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన ఈ కొత్త పుస్తకాలను అందించడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ పంపిణీలో తహసిల్దార్ కృష్ణారెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ చైర్మన్ డాక్టర్ ఇమాంసా, టీడీపీ మాజీ మండల అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు. నూతన పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## నూతన దుస్తులు పంపిణీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రాబోయే సంక్రాంతి పండగ పురస్కరించుకుని విద్యార్థులకు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ముప్పూరి విజయలక్ష్మ నూతన దుస్తులు గురువారం పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు దివ్యాంగుల కోఆర్డినేటర్ సంజీవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ షరీఫ్ పాల్గొన్నారు.





## మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఎంపిడిఓ

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గార్లపేట రహదారిలో గల మోడల్ స్కూల్‌ను ఎంపిడిఓ అబ్దుల్ ఖాదర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి పదవ తరగతి పరీక్షలు గురించి అడిగి తెలుసుకున్నారు.వారి సామర్థ్యాలు, విద్యార్థులు మార్కులు గురించి అడిగి తెలుసుకొని సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజనముకు సంబంధించిన స్టాక్ పరిశీలించి విద్యార్థులతో మధ్యాహ్నం భోజనము చేసి, రుచికరంగా, సంతృప్తికరంగా ఉందా అని అడిగి తెలుసుకున్నారు. సైన్స్ ల్యాబ్‌ను, ఆర్వో ప్లాంట్, మరుగు దొడ్లు పరిశీలించి రోజు శుభ్రపరచాలని సూచించారు. పరిసరాలు ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.

## చిన్నారులకు ఆటపాటలతో విద్యను బోధించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని జమ్మలమడక అంగనవాడి కేంద్రాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి, జిల్లా ప్రథమ ఆర్డినేటర్ వెంకట్రావు గురువారం సందర్శించారు. ప్రీ స్కూల్ పిపి1, పిపి2 పిల్లల అభ్యసన సామర్థ్యాలైనా శారీరక అభివృద్ధి, మేధాభివృద్ధి, భాష, అక్షరాస్యత అభివృద్ధి, కళాత్మక, సామాజిక భావోద్వేక అభివృద్ధిని పరీక్షంచారు. స్థూల, సూక్ష్మకండర అభివృద్ధి, చలన నైపుణ్యాలు, రంగులు అద్దుట, క్రమబద్ధమైన ఆలోచన, వర్గీకరణ, సమస్యకు సమాధానాలు, కొలత, క్రమాన్ని గుర్తించడం, సంఖ్యలను గుర్తించడం, అంకెలతో కూడిక తీసివేత, తెలుగులో విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం, ముద్రణ అవగాహన, ధ్వని సంబంధిత అవగాహన, కళను వ్యక్తపరచుట, భావోద్వేగాలను గుర్తించడం వంటి నైపుణ్యాలను పరిశీలించారు. విద్యార్థులతో ఆటలు, పాటలు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పి.భాగ్యలక్ష్మ, హెల్పర్ కోటేశ్వరమ్మ, పిల్లలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు విశ్వకర్మ సిద్దు సేవ ట్రస్ట్ వితరణ

పంగులూరు, మేజర్‌న్యూస్: బధిర, మానసిక దివ్యంగులకు విశ్వకర్మ సిద్దు సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందజేస్తామని ట్రస్ట్‌చైర్మన్ సిద్దు వెంకట సుబ్బారావు అన్నారు. అద్దంకి బధిర మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో శ్రీవిశ్వకర్మ సిద్దు సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో సిద్దు కోటేశ్వరరావు జ్ఞాపకార్థం సంక్రాంతి కానుకగా 25 కేజీ రైస్‌ను విద్యార్థులకు బిస్కెట్లు ప్యాకెట్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సమాజానికి అవసరమైన ఎన్నో కార్యక్ర మాలను నిర్వహిస్తున్నామని సిద్దు వెంకటసుబ్బారావు తెలిపారు.



# నేడు బల్లికురవలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

## హాజరుకానున్న మంత్రులు గొట్టిపాటి, బీసీ జనార్ధన్‌రెడ్డి

బల్లికురవ, మేజర్‌న్యూస్: పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, భూమి పూజ కార్యక్రమాలలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిలు నేడు బల్లికురవ మండలంలో పర్యటించనున్నారు. మంత్రుల పర్యటన ఈ విధంగా కొనసాగనుంది. ముందుగా ఉదయం 10:15 గం.లకు 4 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన అద్దంకి-సంతమాగులూరు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన



ఉదయం 10:30 గం!లకు 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన వంతెన ప్రారంభోత్సవం 10:45 గం!లకు 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మండల ప్రజావైద్యశాల భవనం11:00 గం!లకు 1.64 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల వసతి గదుల ప్రారంభోత్సవం ఉదయం 11:15 గం!లకు కొత్తపాలెంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవం, ఉదయం 11:30 గం!లకు 8.80 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన వర్చ్చురు పెదజా గర్లమూడి-పూరిమెట్ల రోడ్డు అభివృద్ధి పనులకు శంకు స్థాపన, మధ్యాహ్నం 12:00 గం!లకు,బల్లికురవ జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ కార్యక్రమాలలో మంత్రులు పాల్గొననున్నారు.





## అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న డి ఇ ఇ

రేపల్లె, మేజర్‌న్యూస్: న్యాయస్థానాల సముదాయంలో నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లను గురువారం రోడ్లు భవనాల శాఖ ఉప కార్యనిర్వహణాధికారి పి రాజేష్ అసిస్టెంట్ ఇంజనీర్ విద్యాసాగర్ లు పరిశీలించి నిర్మాణం చేపడుతున్న కార్మికులకు పలు సూచనలు సలహాలు ఇరవై లక్షల రూపాయల నిధులతో మహిళలకు విభిన్న ప్రతిభా వంతులకు పురుషులకు ట్రాన్స్ జెండర్ లకు వేరువేరుగా మరుగుదొడ్లు నిర్మాణం చేపడుతున్నామని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.



## నాలుగో రోజుకు సహకార సంఘాల ఉద్యోగుల నిరసనదీక్ష

రేపల్లె, మేజర్‌న్యూస్: ఉద్యోగులకు చెల్లించే గ్రాడ్యుటి సీలింగ్ 2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారు గ్రాట్యూటీ చట్టాన్ని అమలుపరిచే చట్ట ప్రకారం చెల్లించాలని కోరుతూ గురువారం రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సహకార బ్యాంకు వద్ద నిరసన దీక్షను చేపట్టారు ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఐదు లక్షల తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించి ఉద్యోగి సర్వీస్ లో మరణిస్తే ఆ కుటుంబం ఆధారం లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు. 2019 తర్వాత సహకార సంఘాలలో చేరిన ఉద్యోగుల వెంటనే రెగ్యులర్ చేయాలని వారికి కూడా జీవో నెంబర్ 36 అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వారి పాలెం కైతేపల్లి ఇసుకపల్లి మంత్రిపాలెం సహకార సంఘాల సీఈఓ లు బి కుమార్ రాజా బి సురేష్ బాబు పి నాగజ్యోతి బాపట్ల జిల్లా సహకార సంఘాల ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరే పల్లి సీఈవో శ్రీనివాసరావు, రాంప్రసాద్ గూడవల్లి సిఈఓ కొండేటి హెబ్బేజు, పూడివాడ కేవిస్ రామయ్య, నగరం సీఈవో లక్ష్మణరావు రాములు స్టాఫ్ అసిస్టెంట్లు కే సుబ్రహ్మణ్యం ఏ వెంకటేశ్వరరావు శ్రీకాంత్ సిహెచ్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన కోన



బాపట్ల మేజర్ న్యూస్: తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో గురు వారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిన బాపట్ల వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి .

# 23 హెల్త్ క్లినిక్‌ల అభివృద్ధికి 7 కోట్ల నిధులు



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలు తెలిసిన వెంటనే పరిష్కారం అయ్యేంతవరకు గొట్టిపాటి లక్ష్మి పోరాటం చేస్తూ ఉంటారనేది ప్రజల నానుడి. ఆ మాటను నిజం చేస్తూ ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ హాస్పటల్ అభివృద్ధికి పట్టుబట్టి నిధులు మంజూరు చేయించింది డాక్టర్ లక్ష్మి. దర్శి నియోజకవర్గం లోని 23 హెల్త్ సెంటర్ల అభివృద్ధికి దాదాపు 7 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం శుభపరిణామం. ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు , వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్‌కి దర్శి ప్రజల తరపున డాక్టర్ లక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 18 నెలల కూటమి పాలనలో, అభివృద్ధి సంక్షమమే ధ్యేయ ంగా సాగుతున్న పాలనలో మన నియో జకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభి వృద్ధికి నిధులు మంజూరు కావడం అభివృద్ధిలో మరో మైల్ రాయిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆనంద వ్యక్తం చేశారు.

# హిట్ అండ్ రన్ బాధితులకు పరిహారం: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



కాంపెన్సేషన్ టు విక్టిమ్స్ ఆఫ్ హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్స్ స్కీం2022 అమలుపై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ప్రమాదానికి కారణమైన వాహనం ఆచూకీ గుర్తించలేని సందర్భాలను హిట్ అండ్ రన్ కేసులుగా పరిగణిస్తారని తెలిపారు. అటువంటి ప్రమాదాలలో మరణించిన లేదా గాయపడిన బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య, అవి ఏ దశలో పెండిం‌గ్‌లో ఉన్నాయన్న అంశాలను కలెక్టర్ సమీక్షించారు. పరిహారం మంజూరు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా రవాణా శాఖలో ఆన్‌లైన్ ద్వారా అమలవుతున్న వాహన్, సారథి సేవల పనితీరును కూడా పరిశీలించారు. పర్మిట్లు, పన్నుల చెల్లింపుల విషయంలో ప్రజలకు అందుతున్న సేవలలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె. పరంధామ రెడ్డి, బాపట్ల ఆర్‌డీఓ గ్లోరియ, కలెక్టరేట్ ఏఓ మల్లికార్జున, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# అభ్యుదయ రైతుకు సంక్రాతి పురస్కారం




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరు గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు నల్లబోతు వేణుగోపాల్ కు సంక్రాంతి పురస్కారాన్ని అందుకున్నారు. విజ్ఞాన్స్ ఫౌండేషన్ ఫర్ సైన్స్, టెక్నాలజీ డ రీసెర్చ్,డీమ్డ్ టు బి యూనివర్సిటీ, రైతు నేస్తం ఫౌండేషన్ అత్యంత గర్వంగా గౌరవపూర్వకంగా నిర్వహిస్తున్న 'సంక్రాంతి సంబరాలు 2026'లో భాగంగావ్యవసాయ రంగంలో కనపరుస్తున్న అంకితభావం , అనుసరిస్తున్న ఆధునిక విధానాలకు గుర్తింపుగా, సంక్రాంతి పురస్కారంను వేణుగోపాల్ అందుకున్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీ తాతినేని రమేష్ బాబు బిఎఫ్ ఎస్‌టిఆర్ ఛాన్సర్ పావులూరి సుబ్బారావు విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య విజ్ఞాన్ గ్రూప్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు రైతు నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు పద్మశ్రీ ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదగా సంక్రాంతి పురస్కారాన్ని వేణుగోపాల్ అందుకున్నారు. వ్యవసాయ సమాజానికి మీ కృషి ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ వేడుకలో భాగంగా పంటలవారీగా ఎదురయ్యే సవాళ్లు,వినూత్న పరిష్కారాలపై "రైతు-శాస్త్రవేత్తల చర్చా వేదిక' నిర్వహించారు. కూరగాయలు పంటలపై ఎధురౌతున్న సమస్యలపై జరిగిన మేధోమదన కార్యక్రమములో మీ విలువైన సలహాలు, సూచనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందని రైతు నేస్తం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నారని వేణుగోపాల్ తెలిపారు.



## ప్రభుత్వ పథకాల అంశాలపై వీడియో కాన్ఫరెన్స్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ఏపీ సచివాలయం లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. ప్రజా సానుకూల అవగాహన, డాక్యుమెంట్స్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, ఎంఎస్ఎంఇ ల స్థాపన, 2025 భాగస్వామ్య శిఖరాగ్ర సమావేశం,ఎంఒయులు, పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, పంచాయతీరాజ్ సేవలు, పౌరసరఫరాల శాఖ (దీపం పథకం), బస్ సర్వీసెస్ మరియు బస్ స్టేషన్, రిజిస్ట్రేషన్స్ సేవలు, నీటి పారుదల శాఖ, ఎకో టూరిజం సేవలు, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై సమీక్ష చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దీపం, డి ఆర్ డి ఎ, జి ఎస్ డబ్ల్యూ ఎస్,ఆర్ టి సి,సంస్థ లో ఇంకా మెరుగైన సేవలు అందించాలని,అప్పుడే రాష్ట్ర స్థాయి లో మంచి ర్యాంకింగ్ వస్తొందని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయ సేవలు ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని, జీ సస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ గ్రామ వార్డు సచివాలయాలను తనిఖీ చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు .జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆర్‌టిసి, ఆర్‌యం. విమల, ఇంచార్జి డిఆర్డీఏ పి డి.లవన్న, డిఎస్ఓ. బాషా,జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జి యం. డి ఐ సి. జీఎం రామకృష్ణ,గ్రామ వార్డు సచివాల యాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్,డియల్ డి ఓ.విజ యలక్ష్మి, వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.



## జగన్‌ని కలిసిన కొక్కిలిగడ్డ చంచయ్య

బాపట్ల మేజర్‌న్యూస్: తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహ నరెడ్డి ని కలిసి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన రాష్ట్ర యువజన విభాగ జోన్-3 వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ని కిట్టు ,బాపట్ల జిల్లా యువజన విభాగ అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య .

## వెంకాయమ్మ పెద్దకర్మకు నివాళులర్పించిన ఆమంచి

వేటపాలెం మేజర్ న్యూస్ : వేటపాలెం గ్రామ వాస్తవ్యులు భూపతి నాగేశ్వరావు తల్లి వెంకాయమ్మ ఇటీవల పరమపదించగా, ఆమె పెద్దకర్మ కార్యక్రమం



బుధవారం వేటపాలెంలో జరిగింది. ఈ కార్యక్రమంలో చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ పాల్గొని వెంకాయమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం భూపతి నాగేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ పార్కులకు స్థలాలు గుర్తిస్తున్నాం

## ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎంఎస్ఎంఈ పార్కులకు త్వరగా స్థలాలను గుర్తిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. వీటితో పాటు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్న అంశాలలో చర్యలను వేగవంతం చేశామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు వివరించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సిఎస్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డిఆర్ఓ బి.చిన ఓబులేసు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ ఉండాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం క్షేత్రస్థాయిలో అమలవుతున్న తీరు, పెట్టుబడిదారుల సదస్సులో జరిగిన ఒప్పందాల మేరకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సదుపాయాల కల్పన, కలెక్టర్ల కాన్ఫరెన్స్లో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలలో వేగంగా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశాల నిర్వహణతో పాటు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, పారిశుద్ధ్యము, సులభంగా ఆస్తుల రిజిస్ట్రేషన్లు, నీటిపారుదల, దీపం పథకం కింద కనెక్షన్ల మంజూరు, సచివాలయాల ద్వారా అందుతున్న సేవలు, క్రీడల నిర్వహణకు కల్పిస్తున్న సదుపాయాలు, తదితర అంశాలపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల్లో వ్యక్తం అవుతున్న అభిప్రాయాలపై ఈ సమావేశంలో సిఎస్ సమీక్షంచారు. ప్రజల్లో సానుకూల దృక్పథం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా చర్యలు ముమ్మరం చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు.



# నిరంతర విద్యుత్తు అందించాలి

## విద్యుత్ శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు



ఒంగోలు,మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజినీరు కట్టా వెంకటేశ్వర్లు ు విద్యుత్ వినియోగదారులకు నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించడం కోసం అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్ అందిం చాలంటే ముఖ్యంగా ఫీడర్‌లోని సాంకేతిక నష్టాలను అధిగమించడానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులకు కార్యాచరణ చెయ్యాలని ఆదేశించారు. వాటితో పాటు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. పరివర్తకాలు చోరీ కాకుండా ఏపిటిఎస్, స్థానిక పోలీసులు, గ్రామస్తుల సాయంతో గస్తి కాస్తు చోరీలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యుటివ్ ఇంజినీరులు పి.వి.ఉషారాణి, పి. శ్రీనివాసులు, సిఐ బిటి.నాయక్, ఇతర విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# 10న విద్యా సదస్సును జయప్రదం చేయండి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన జరుగు కార్యక్రమ ఏర్పాట్లను మండల శాఖ సబ్ కమిటీ సభ్యులు పరిశీలించి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈశ్వరయ్య, మౌలాలి, జిల్లా కార్యదర్శి బషీరన్నిసా, వి.రామారావు, జేవీఆర్, గుమ్మడి సురేష్, ఐ.వి.సుబ్బారావు, ఎన్.సంజీవ కుమార్, కట్టా వెంకటేశ్వర్లు, జవహర్ బాబు, కొల్లా వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర సాంఘిక సంక్షమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మారిటోరియం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య నారాయణ, రాష్ట్ర టూరిజం బోర్డు చైర్మన్ నూకసాని బాలాజీ, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఓడ చైర్మన్ షేక్ రియాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి, ఎం.పీ.పీ. నల్లమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, మండవ జయంత్‌బాబు టొబాకో గ్రోయర్స్ చైర్మన్, మద్దిపాడు ఏఎంసి చైర్మన్, వైస్‌చైర్మన్ రాజేశ్వరి, ఖాజావలి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చెన్నుపాటి మంజుల, కొప్పుల భానుమూర్తి, పూర్వ రాష్ట్ర కార్యదర్సులు పాండురంగ వరప్రసాద్, జిలాని తదితరులు పాల్గొననట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీహర్షిణీలో సంక్రాంతి సంబరాలు

## అలరించిన విద్యార్థినుల ర్యాంప్ వాక్

## ముగ్గుల పోటీల విజేతలకు దామచర్ల నాగసత్యలత బహుమతులు ప్రదానం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని శ్రీహర్షిణి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సతీమణి దామచర్ల నాగసత్యలత, బ్రిలియంట్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ తాహూరు, డ్రీమ్ స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మదేవి, శ్రీహర్షిణి విద్యాసంస్థల కరస్పాండెంట్ గోరంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి అని సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించి శుభసూచికమన్నారు. ఈ పండుగను పంటల పండుగగా కూడా అభివర్ణిస్తారని పేర్కొన్నారు. ఈ పండుగను నాలుగు రోజులపాటు భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమలుగా ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా శ్రీహర్షిణి డిగ్రీ కళాశాల ప్రాంగణం నందు సంక్రాంతి పండుగ సంబరాలను అంబరాన్ని అంటే విధంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రాంగణంలో భోగి మంటలు వేసి భోగి పండుగ విశిష్టతను తెలిపారు. అలాగే చిన్న పిల్లలకు భోగి పళ్ళు వేయడం జరిగింది. ప్రాంగణంలో గంగిరెద్దుల విన్యాసాలు విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీ, రాంప్ వాక్ నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు వందల సంఖ్యలో పాల్గొని పోటీపడ్డారు రంగులతో ముగ్గులను అలంకరించి కళాశాల ప్రాంగణాన్ని అందంగా తీర్చిదిద్దారు. అలాగే వివిధ రకాల వస్త్రధారణలతో రాంప్ వాక్‌లో పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు స్థానిక ఎమ్మెల్యే సతీమణి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హర్షిని విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, హర్షిత్, విద్యాసంస్థల డీన్ దాది ఆంజనేయులు, కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు, ప్రతాప్, శంకర్, సాయిరాజేష్, గిరీష్, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



# కలెక్టర్‌ను కలిసిన బహుజన ఉద్యోగుల సంఘ బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ పి. రాజాబాబును గురువారం బహుజన ఉద్యోగుల సంఘం బృందం కలిశారు. కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాద పూర్వంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బహుజన ఉద్యోగుల సంఘం అధ్యక్షలు తేళ్లా అంజయ్య, ప్రధాన కార్యదర్శి మిడసల నాగార్జున, వర్కింగ్ ప్రసిడెంట్ యం. రాజేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జె.వీరాంజనేయులు, అసిస్టెంట్ కార్యదర్శి జె.నారాయణరావు, జాయింట్ సెక్రెటరీ యం. తిరుపాలు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి సన్నిధిలో భూమిరెడ్డి దంపతులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: కలియుగదైవం తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామిని వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా మండలంలోని అయ్యలూరివారిపల్లెకు చెందిన మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వైకుంఠద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో భూమిరెడ్డి దంపతులు, కుటుంబసభ్యులు ఉన్నారు.

# సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్-2ను సందర్శించిన అధికారి



అద్దంకి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్–2ను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్.లక్ష్మనాయక్ గురువారం రాత్రి సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. హాస్టల్‌లోని సదుపాయాలను ఆయన పరిశీలించారు. పూర్తిస్థాయిలో 62మంది విద్యార్థులు హాస్టల్లో ఉన్నట్లు ఆయన గుర్తించారు. పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న తీరుపై ఆరా తీసి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ హాస్టల్ లో విద్యార్థుల కోసం కూల్, హాట్ డ్రింకింగ్ వాటర్ సదుపాయం ఉన్నది. స్నానానికి వేడి నీళ్ల కోసం గీజర్లు, చదువుకోవడానికి స్టడీ చైర్స్ ఉన్నాయి. డిఎంఎఫ్ నిధులతో ఈ సదుపాయాలను హాస్టల్లో ఏర్పాటు చేశారు. వాటి స్థితిగతులను లక్ష్మనాయక్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ. యువ స్వరూప, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ వీరాస్వామి, ఇతర అధికారులు ఉన్నారు.

# రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఏపీ జేఏసీ అమరావతి డైరీ, క్యాలెండర్‌ను జిల్లా జాయింట్‌కలెక్టర్ గోపాలకృష్ణ రోణంకి ఆవిష్కరించారు. గురువారం ప్రకాశం భవనంలోని జేసిఛాంబర్‌లో ఈఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షలు, ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ పిన్నిక మధుసూదనరావు, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ట్రెజరర్ ఊతకోలు శ్రీనివాసరావు, కలెక్టరేట్ అధ్యక్షలు బి.సత్య శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, వై.ప్రశాంత్‌నాయుడు, వెంకటేశ్వరరాజు, హరిత, మీనా, మేరీ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఎస్‌బిఎన్‌ఆర్‌ఎంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ఎస్‌బిఎన్ ఆర్‌ఎం పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ముందస్తుగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బందుగుల నారాయణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను, రైతన్నలు పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసే భోగి మంటలు, గొబ్బెమ్మలు, కనుమ పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గులు, గాలిపటాల పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం హెడ్మాస్టర్ బివి సుబ్బారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ రేవతిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంక్రాంతికి సంబంధించి హరిదాసు వేషధారణ, సంక్రాంతి నృత్యాలు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మన భూమి-మన హక్కు పాసు పుస్తకాల పంపిణీ



హనుమంతునిపాడు,మేజర్‌న్యూస్:మండల పరిధిలోని ఉమ్మనపల్లి పంచాయతీలోని ఏపీ అగ్రహారంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం గురువారం తాసిల్దార్ షేక్ నాగుల్ మీరా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ మీ భూమి-మీ హక్కు రాజముద్రతో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర యువ నాయకులు ముప్పా రంగసాయి, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, బిసి సెల్ అధ్యక్షులు కూరాకు బాల నారాయణ యాదవ్, మండల కార్యదర్శి మాలపాటి తిరుపతిరెడ్డి (సుమిత్ర మెష్), రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రీసర్వే పూర్తైన గ్రామాల్లో పట్టాదారు పాసు పుస్తకాలు



పామూరు, మేజర్‌న్యూస్: భూమిపై రైతుకు ఎలాంటి సందేహం లేకుండా సంపూర్ణ హక్కు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని భూవివాదాలకు శాశ్వతంగా చెక్ పెట్టే దిశగా విధానాలను కచ్చితంగా అమలు చేస్తున్నామని తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు అన్నారు. మండల పరిధిలోని కంబాల దిన్నెలో రీసర్వే పూర్తైన గ్రామాలకు చెందిన రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్, మన్నం రమణయ్య, చుంచు కొండయ్య, గొల్ల వీరబాబు, ఏలూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌ఎన్‌ఎల్ ఆఫర్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: బి.ఎస్.ఎన్.ఎల్.,4 జీ సిమ్ ఫ్రీగా తీసుకొని, ఒక్క రూపాయి రీఛార్జ్ తో 30 రోజులు, ప్రతి రోజు 2 జీ. బి నెట్ మరియు వాయిస్ కాల్స్ ఉపయోగించుకోవలసినదిగా జేటిఓ శివకృష్ణ తెలిపారు. చీమకుర్తి లోని బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీస్‌లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు ఇవ్వబడుతుందని డివిజనల్ ఇంజనీర్ ఎం. వీరాంజనేయులు తెలిపారు.

# మంగళ నీరాజనాలర్పించడమే భగవంతునిపై నిజమైన ప్రేమకు నిదర్శనం



ఒంగోలు, మేజర్‌న్యూస్: భగవంతుని పాదాలకు శరణాగతి సమర్పించి మంగళ నీరాజనాలు అర్పించడమే భగవంతునిపై భక్తుల నిజమైన ప్రేమకు నిదర్శనమని టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. గాంధీరోడ్డులోని గీతా మందిరంలో తిరుప్పావై ప్రవచనాలలో గీతా మందిరం భక్త బృందం జ్యోతులతో స్వామీవారికి మంగళ నీరజనాలు సమర్పించారు. తిరుప్పావై పాశురాలలో 'పోత్తి' పాశురం విశిష్టమైనదని పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. లోకాలను రక్షంచే శ్రీకృష్ణ పరమాత్మకు రక్షణ కల్పించాలన్న భక్తుల ప్రేమకు నిదర్శనం ఈ పాశురంలోని అంతరార్థమని వివరించారు. గీతా మందిరం మహిళా భక్త బృందం రాధాకృష్ణులు, గోదాదేవి వేషధారణతో అలరించారు. శ్రీకృష్ణుడు ముందు పూలతో చిట్టి పాదాలను ఏర్పాటు చేసి వాటి చుట్టూ జ్యోతుల వెలిగించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. టిటిడి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సంతపేటలోని వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న తిరుప్పావై ప్రవచనంలో భాగంగా ఆండాళ్ గోష్టి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేంకటేశ్వర స్వామి వారికి జ్యోతులు వెలిగించి మంగళ హారతులు సమర్పించారు.

# పాలనలో వేగం పోలీసింగ్‌లో దూకుడు నో కాంప్రమైజ్!!

**మొదటి పేజీ తరువాయి** పనితీరు పై పర్యవేక్షణ పెంచడంతో గడువులోగా పనులు పూర్తి అవుతున్నాయి. గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు పరిపాలన వ్యవస్థ మరింత చురుగ్గా మారింది. సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారికి ప్రయోజనాలు చేరాలన్నదే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ స్పష్టమైన సూచనలు ఇస్తున్నారు. మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం వంటి రంగాల్లో జరుగుతున్న పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. సమస్యలు ఉన్న చోటే పరిష్కారం కావాలన్న దృక్పథంతో క్షేత్రస్థాయిలో పర్యటనలు పెరిగాయి. కలెక్టర్ రాజాబాబు పరిపాలనలో ప్రధానంగా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు కేవలం నమోదు వరకే కాకుండా, పరిష్కారం దాకా చేరాలన్న దిశగా అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేస్తున్నారు. రెవెన్యూ సమస్యలు, భూ వివాదాలు, ప్రభుత్వ సేవల అమలులో జాప్యం వంటి అంశాలపై ప్రత్యేక సమీక్షలు నిర్వహిస్తున్నారు. గ్రామ, మండల స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలోనే పరిశీలన పెరగడంతో పనుల నాణ్యతపై దృష్టి కేంద్రీకృతమైంది. మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి సంబంధించిన పనులు గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. అధికార యంత్రాంగంలో బాధ్యత, జవాబుదారీతనం పెరగడం స్పష్టంగా కనిపిస్తోంది.

**పోలీసింగ్‌లో పెరిగిన నమ్మకం**

ఇదే సమయంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పోలీసింగ్‌లో నమ్మకం, క్రమశిక్షణ అనే రెండు అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. నేరాల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకుంటూనే, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించే పోలీసింగ్‌ను ప్రోత్సహిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, గంజాయి, మద్యం వంటి అంశాలపై నిఘా పెంచారు. శాంతి భద్రతలు మరింత బలపడ్డాయి. నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, అక్రమ మద్యం, గంజాయి వంటి అక్రమాలకు అడ్డుకట్ట వేసే చర్యలు కొనసాగుతున్నాయి. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యాచరణతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నారు. పోలీస్ శాఖలో టెక్నాలజీ వినియోగం పెరగడంతో పర్యవేక్షణ వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారింది. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూనే చట్ట పరిరక్షణలో కట్టుదిట్టుగా ఉండాలన్న దిశగా అధికారులు పని చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యాచరణతో ప్రమాదాల నివారణకు చర్యలు కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు శాంతి భద్రతల పరిరక్షణకు సమగ్ర ప్రణాళిక అమలు అవుతోంది. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించే పోలీసింగ్‌కు ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఫిర్యాదుదారులకు తక్షణ స్పందన, సమస్యల పరిష్కారంలో మానవీయ దృక్పథం అవలంబించాలన్న సూచనలు అధికారులకు ఇస్తున్నారు. దీంతో పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోంది.

మొత్తంగా చూస్తే, కలెక్టర్, ఎస్పీ మధ్య సమన్వయం జిల్లా పరిపాలనకు బలంగా మారింది. అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో శాంతి భద్రతల అంశాలపై ముందస్తు ప్రణాళికలు రూపొందించడం, సమస్యలు తలెత్తక ముందే పరిష్కార మార్గాలు అన్వేషించడం వంటి చర్యలు కనిపిస్తున్నాయి. అధికార యంత్రాంగం ఒకే దిశగా పనిచేయడం వల్ల ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెరిగింది. తద్వార జిల్లాలో పాలన స్థిరత్వంతో ముందుకు సాగుతోంది. అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతుండగా, శాంతి భద్రతలు పటిష్టంగా ఉండటంతో ప్రజలకు భరోసా కలుగుతోంది. కలెక్టర్ రాజా బాబు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు సమన్వయంతో జిల్లా పరిపాలన ప్రజల నమ్మకాన్ని మరింత బలపరుస్తూ కొత్త దిశగా అడుగులు వేస్తోంది.

# ఉలిచి అభివృద్ధికి కృషి చేస్తా





**మొదటి పేజీ తరువాయి** సంతోషమని అన్నారు. ఉలిచి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సూర్యశ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ఉలిచి గ్రామ అభివృద్ధి విషయంలో గ్రామస్తులందరూ ఐక్యంగా ఉంటారని, ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తానని, అందులో భాగంగా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మండల అభివృద్ధి అధికారి కె.రాజశేఖర్, డాక్టర్ చుంచు చలమయ్య, ఉలిచి గ్రామ సర్పంచ్ చుంచు మురళీ, చుంచు సింగయ్య, మండవ సుబ్బారావు, షేక్ సర్దార్‌భాషా, ముప్పవరపు శ్రీనివాసరావు, చుంచు రామాంజనేయులు, ఎర్రంనేని నరసింహారావు, ఎర్రంనేని వెంకటశేషయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ కోటేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.కాంచన పాల్గొన్నారు.

# అంగట్లో అమ్మకానికి బియిడి సర్టిఫికెట్లు

**మొదటి పేజీ తరువాయి** విద్యార్థులు కళాశాలకు వచ్చినట్లుగానే అధ్యాపకులు బోధించినట్టు దాఖలాల్లేవు. పొరుగు రాష్ట్రాల విద్యార్థులను కొంతమంది దళారుల అవతారమెత్తి వ్యాపారంగా మార్చుతున్నారు. దళారులతో కళాశాల యాజమాన్యం కుమ్మక్కై కోట్లాది రూపాయలు వెనకేసుకుంటున్నారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఒక్కరోజు కూడా కళాశాలకు రాకపోయినప్పటికీ, సంవత్సరం పరీక్షలకు విహారయాత్రకు వచ్చినట్లు దరిశిలో లాడ్జిలు తీసుకొని అక్కడ బసచేసి పరీక్షలు రాస్తుంటారు. మాస్ కాపీయింగ్‌కు అధికారులు సహకరిస్తుంటారు. పట్టణంలో 17 బీఈడీ కళాశాలలున్నాయన్న సంగతి స్థానిక ప్రజలకే తెలియదు. దీన్నిబట్టి ఏ స్థాయిలో వ్యాపారం జరుగుతుందనేది ఇట్టే అర్థమవుతుంది. దర్శిలో యథారాజా తథా ప్రజా అన్నట్టు బీఈడీ వ్యాపారం కొనసాగుతుంది. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే ఈ పద్ధతిలో అక్రమంగా బీఈడీ సర్టిఫికెట్లు పొంది బావిభారత పౌరులకు ఏ విధమైన విద్యను అందిస్తారని ప్రజలు అంటున్నారు. ఇటువంటి అక్రమ మార్గాలను నియంత్రించాల్సిన యూనివర్సిటీనే మిన్నుకుండిపోవడంపై విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా ఉన్నత విద్యాశాఖ అధికారులు స్పందించి ఇటువంటివి జరగకుండా నియంత్రించి క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించే ఉపాధ్యాయులు అందించాలని పలువురు కోరుతున్నారు.

# టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ఐదో తరగతి విద్యార్థులకు నిర్వహించారు. ఈ పరీక్షను స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించగా 131 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ స్థానం పొందిన కొత్త గొల్లపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థి ఏ. నాగకౌషిత కు షీల్డ్ మెరిట్ సర్టిఫికెట్ మరియు 1500 నగదు బహుమతి, ద్వితీయ స్థానం సాధించిన అడివిది పాలెం ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని పి. శివ సంజునకు షీల్డ్ మెరిట్ సర్టిఫికేట్ మరియు 1200 నగదు బహుమతి, తృతీయ స్థానం పొందిన నలుగురు విద్యార్థులు పెదగంజాం మెయిన్ కు చెందిన జగదీష్ ,పెదగంజాం పల్లె పాలేనికి చెందిన బాలు ,రాజు బంగారు పాలెం ప్రాథమిక పాఠశాలకు చెందిన, కరుణాకర్ రెడ్డి, పెదగంజా మెయిన్ పాఠశాలకు చెందిన మోహన్ శ్రీ లకు, షీల్డ్ మెరిట్ సర్టిఫికేట్ వెయ్యి రూపాయల నగదు బహుమతి అందించారు. క్లస్టర్ స్థాయిలో కూడా నిర్వహించిన టెస్ట్ లో ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు ,కూడా నగదు బహుమతి ప్రోత్సాహక బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కే ధనలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదవాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. మండల తాసిల్దార్ జె ప్రభాకర్ రావు మాట్లాడుతూ, ఉన్నత స్థాయిలో ఉన్న అధికారులందరూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించారని, అందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలని సూచించారు. మండల విద్యాధికారి కె అజయ్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడవకుదురు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కే రామారావు, పెద్దపల్లి పాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులుగా వై రామాంజనేయులు మంగు శ్రీనివాసరావు వి వెంకటేశ్వరరావు ఎస్ కోటయ్య మండల విద్యా వనరుల సిబ్బంది మరియు సిఆర్పిలు పాల్గొన్నారు.



## సంక్షేమానికి పునాది ఏకీకృత కుటుంబ సర్వే: డిప్యూటీ ఎంపిడివో

పామూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఏకీకృత కుటుంబ సర్వే సంక్షేమ పాలనకు దిశానిర్దేశం చేసే కీలక ఆయుధమని డిప్యూటీ ఎంపిడివో షేక్ హజరత్ అలీ అన్నారు. వగ్గంపల్లిలో జరుగుతున్న సర్వేను గురువారం ఆయన పరిశీలించారు. ప్రజలందరూ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వగ్గంపల్లి పంచాయతీ కార్యదర్శి ఇండ్ల హరినారాయణ, పశువైద్య సహాయకులు మాలకొండయ్య, నాయకులు గొడుగులూరి కిరణ్ పాల్గొన్నారు.




## సిఐ మాకినేని శ్రీనివాసరావుకు సత్కారం

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు సర్కిల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన సిఐ మాకినేని శ్రీనివాసరావును మండల తెదేపా మహిళా నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్, రేషన్ డీలర్ మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, జగదాభి రమణమ్మ, నూర్జహాన్, షమ్మీ, ఈశ్వరమ్మ, షాహెరా, షమీమ్ పాల్గొన్నారు.



## సిఐని కలిసిన అడుసుమల్లి

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు సర్కిల్ సిఐ మాకినేని శ్రీనివాసరావును శ్రీ అచ్చమాంబ దేవస్థాన కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



దర్శి, మేజర్‌న్యూస్: వాహన చోదకులు రోడ్డు భద్రత నిబంధనలను పాటించి ప్రమాదాలను నివారించాలని దర్శి ఎంవీఐ పి.రవికుమార్ కోరారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా దర్శి మోటార్ వాహనముల తనిఖీ అధికారి కార్యాలయంలో లయన్స్ క్లబ్ సహకారంతో గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఆటో డ్రైవర్లు, క్యాబ్, స్కూల్ బస్సుల డ్రైవర్లు 115 మందికి కంటి పరీక్షలు, హెల్త్ చెకప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐ పీ రవికుమార్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు.కంటి చూపు సమస్యలు ఉన్నవారు డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉంటాయని అందువల్ల రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ కచ్చితమైన నిబంధనలు పాటించాలని,విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు.ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్లు, క్యాబ్ డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ప్రభుత్వ కంటి వైద్య నిపుణులు డాక్టర్ బి గీతా పద్మ కంటి పరీక్షలు నిర్వహించగా,లయన్స్ క్లబ్ సభ్యులు కోట హనుమంతరావు, వెల్నాటి స్వాములు,కే విద్యాసాగర్,ఎన్ మధు,పీ సత్యం,పి గుప్తా, రవాణాశాఖ కానిస్టేబుల్ వి ఏడుకొండలు సిబ్బంది పాల్గొన్నారు.

## పంచామృతాలతో 365 రోజులు ప్రత్యేక పూజలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని గణపవరం గ్రామం పశ్చిమ భాగాన గల శ్రీ గణపేశ్వర స్వామి వారు 365 రోజులు వేద పండితులు వేదమంత్రాలతో నిత్య అభిషేకములు పంచామృతాలతో ప్రత్యేక అభిషేకములు జరుపుకుంటున్న ఏకైక గణటేశ్వర శివాలయం. మండలంలో ఈ ఆలయ శీమాత్రమే కార్తీక మాసంలో గతంలో ఈ ఆలయంలో వేద పండితుల చే హెూమము నిర్వహించి ప్రత్యేక పూజలు ఘటాభిషేకములు నిర్వహించేవారు ఆ పూజలు నిర్వహించిన సాయంత్రానికి భారీ కుంభ వర్షం కురిసి చెరువులు కుంటలు నిండిపోవడంతో ఈ ఆలయ పరిధిలోని గణపవరం ఎండూరు వారి పాలెం గ్రామాలకు ఒకటే చెరువు ఉండేది ఆ చెరువు నుండి రెండు గ్రామాల ప్రజలు సకాలంలో పంటలు వేసుకొని సంతోషంగా ఉండేవారు. నాగార్జునసాగర్ కాలువ నీరు వచ్చిన తర్వాత గణపవరం గ్రామ చెరువు నీరు లేకపోవడం ఎంతో ఇబ్బందికరంగా మారింది. ఈ గణపేశ్వర స్వామిని మనసారా పూజించి అభిషేకం చేస్తే కోరిన కోర్కెలు తప్పకుండా నెరవేరుతాయి అనే విషయాన్ని మండలంలోని అందరికీ తెలిసిన విషయమే అందుకు లోక కళ్యాణార్థం గణపవరం గ్రామం నకు చెందిన నూనె పెద్ద మల్లారెడ్డి కుమారుడు నరసింహారెడ్డి దంపతులు నిత్యం స్వామివారికి అభిషేకం చేస్తున్నారు. ఈ పూజా కార్యక్రమాలను గణపవరం పురోహితులు కౌతా సత్యనారాయణ వీరితోపాటు గ్రామంలోని భక్తులు నిత్యం పూజలు చేసి దర్శించుకుంటున్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్ పిచ్చయ్య



దర్శి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ నారప శెట్టి పిచ్చయ్య పరిశీలించారు. శివరాజనగర్ నందు నిర్మిస్తున్న సైడ్ డ్రైన్స్ పనులను మునిసిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఎఈ శ్రీరామ మూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో అవకతవకలు జరగకుండా పనులు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల రామగిరి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ గవర్నర్ పర్యటన

పర్చూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ సభ్యులు గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో. జిల్లా 31 50 గవర్నర్. డాక్టర్ ఎస్ వి రాంప్రసాద్ పాల్గొన్నారు. తొలుత స్థానిక జూనియర్ కాలేజీ శాతవాహన హై స్కూల్ ఉప్పుటూరు లో జడ్పీ హై స్కూల్. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం పాల్గొని విద్యార్థులకు జీవితంలో ఉన్నత స్థాయికి ఎది. ఉన్నతంగా జీవించడానికి తగు సూచనలు చేశారు. స్కూల్ ఆవరణలో కానీ ఇంటి. ఇంటి వద్ద మొక్కలు నాటి సంరక్షించిన విద్యార్థులకు సంవత్సరం తర్వాత ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు అనంతరం రోటరీ భవన్లో రోటరీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్ నివారణ విద్యార్థులకు వ్యాక్సిన్ పంపిణీ చేసిన రోటరీ సభ్యులు అభినందించారు. 28 29 సంవత్సరానికి జిల్లా గవర్నర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కె ఎస్ ఆర్ కె ప్రసాద్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో రోటరి అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ ,కోమటి ఆంజనేయులు,అసిస్టెంట్ గవర్నర్ నాగభైరు శ్రీనివాస రావు , కోట శ్రీనివాస రావు తదితరులు పాల్గోన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రసాద్‌కు అభినందనలు




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: హైదరాబాదులో ఈనెల 6, 7వ తేదీలలో జరిగిన జాతీయస్థాయి మాస్టర్ స్పోర్ట్స్ మీటిలో ఆంధ్రప్రదేశ్ నుంచి జరుగుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్ టి ప్రసాద్ ఫస్ట్ విభాగం నందు పాల్గొని షాట్ పార్ట్ డిస్కో త్రో జెవి మూడు విభాగాల నుండి గోల్డ్ మెడల్ సాధించి ఏప్రిల్ నెలలో థయిలాండ్‌లో జరుగు ప్రపంచ స్థాయి మాస్టర్ స్పోర్ట్స్ మీటిలో పాల్గొంటారని జాతీయ స్థాయిలో జరగమని పాఠశాల గుర్తింపు తీసుకు వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్‌టి ప్రసాద్‌కి పాఠశాల ఉపాధ్యాయుల బృందం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## జగన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మదన్



రేపల్లె, మేజర్‌న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్ మోహన్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు పీత మోహన్ లు గురువారం తాడేపల్లి వైయస్సార్ పార్టీ కార్యాలయంలో జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## ముగ్గుల పోటీలు విజేతలకు బహుమతులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం మండల మహిళా సమైక్య కార్యాల యంలో ఏపిఎం మస్తాన్ రావు ఆధ్వర్యంలో గురువారం సం క్రా టంతి సంబరాలు లో భాగంగా మహిళలకు ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు. ఈసందర్భంగా ముగ్గులు, మ్యూజికల్ చైర్ మరియు స్కిప్పింగ్, లెమన్ స్పూన్ ఆటల పోటీలు నిర్వహించగా గెలుపొందిన విజేతలకు మండల సమైక్య ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం డి. మస్తాన్ రావు, సీసీలు గాంధీ, శేషగిరి, శేషవతారం, బాబురావు, నాగలక్ష్మి, అకౌంటెంట్ వివోఏఎస్ సమైక్య సభ్యులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# రైతుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

## అనుబంధ రంగాలకు రుణాలు మంజూరు చేయాలి

## కలెక్టర్ పి.రాజాబాబు పిడిసిసి బ్యాంకు అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించేలా రుణాలను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, పిడిసిసి బ్యాంకు అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026 ఖరీఫ్ సీజన్‌కు గాను 2026-27 రబీ సీజన్‌కు గాను జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వంటి సహకార బ్యాంకుల ద్వారా వ్యవసాయ దాని అనుబంధ రంగాల్లోని ఉత్పత్తులకు రుణాలు, ముఖ్యంగా వ్యవసాయ రుణాలు ఇచ్చేటప్పుడు, రైతులకు ఎంత రుణం ఇవ్వాలి అనే విషయం చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకునివ్యవసాయ దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించేలా రైతులకు రుణాలను మంజూరు చేయాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటల విస్తీరాన్ని పెంచేలా సుక్ష్మ సాగు విధానాన్ని ప్రోత్సహించేలా సహకార బ్యాంకులు రైతులకు అవసరమైన రుణాలను విరివిగా మంజూరు చేయాలని సూచించారు. అలాగే రైతులకు సరైన సమయంలో సరైన మొత్తంలో రుణం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్, బ్యాంకు అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పిడిసిసి బ్యాంకు సిఈఓ పిడివి శర్మ, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖ జెడిలు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, జిల్లా హార్టికల్చర్ అధికారి గోపి చంద్, జిల్లా సెరికల్చర్ అధికారి సుజయ్, పకృతి వ్యవసాయ అధికారి సుభాషిని, పిడిసిసి బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల్లో సానుకూల దృక్పథం పెరిగేలా పనిచేయాలి

## రవాణా శాఖాధికారుల సమీక్షలో కలెక్టర్ పి.రాజాబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల్లో సానుకూల దృక్పథం పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సంబంధిత శాఖ అధికారులతో ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. వాహనాల ఫిట్నెస్, ఏటిఎస్, ఆర్‌సి లైసెన్సు జారీలో జాప్యం పై ఐవీఆర్ఎస్‌లో వ్యక్తం అవుతున్న ప్రజల అభిప్రాయాలను ఈ సమావేశంలో చర్చించారు. డిటిసి సుశీల మాట్లాడుతూ సాంకేతిక సమస్యల వలన వివిధ పత్రాల జారీలో జాప్యం జరుగుతున్నట్లు చెప్పారు. ఈ విషయంలో వస్తున్న గ్రీవెన్స్ అర్జీల విషయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో రవాణాశాఖపై ప్రజల్లో సానుకూల దృక్పథం ఏర్పడేలా చూడాలన్నారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రవర్తన కూడా ముఖ్యమన్నారు. ఈ సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

సూర్యప్రతినిధి, మార్కాపురం: మార్కాపురం జిల్లా మార్కాపురం పట్టణంలోని ఎస్టేట్ కాలనీలో పోలీసులు కఠినమైన కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. డ్రోన్ కెమెరాల సహాయంతో కాలనీ మొత్తం పర్యవేక్షస్తూ ప్రతి సందేహాస్పద కదలికను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా మాదకద్రవ్యాల వినియోగం, రవాణా నివారణపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సర్కిల్ సీఐ సుబ్బారావు, పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. అక్రమ కార్యకలాపాలపై ఎలాంటి సహనం ఉండదని పోలీసులు హెచ్చరించారు.

# ఐడిఎస్ఎంటి ప్లాట్ల వేలానికి అనుమతులు ఇవ్వండి

## ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి నిధులివ్వండి

## టిడ్కో గృహాల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోండి

## మున్సిపల్ మంత్రి, ప్రిన్సిపల్ సెట్రకరీ, సిడిఎంఏకు ఎంపి మాగుంట, మేయర్ గంగాడ సుజాతల వినతి

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలులోని ఐడిఎస్ఎంటి లే అవుట్‌లో ఖాళీగా ఉన్న ప్లాట్ల వేలానికి అనుమతి ఇవ్వాలని, తద్వారా కార్పొరేషన్‌కు ఆదాయం చేకూర్చుకునేందుకు సహకరించాలని, ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి నిధులిచ్చి సహకరించాలని, టిడ్కో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతలు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి నారాయణ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డవలప్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరి సురేష్‌కుమార్, సిడిఎంఏ సంపత్‌కుమార్‌లను కోరారు. గురువారం అమరావతిలోని సెక్రటేరియట్‌లో మేయర్ గంగాడ సుజాత మున్సిపల్ మంత్రి, సిడిఎంఏలను విడివిడిగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ సెక్రటరికి ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డితో కలిసి మేయర్ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, మేయర్ గంగాడ సుజాత పలు విషయాలను ప్రిన్సిపల్ సెక్రటరీతో సుధీర్ఘంగా చర్చించారు. తాను తన ఎంపీ నిధుల నుంచి కార్పొరేషన్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి కొన్ని నిధులు ఇస్తానని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులిచ్చి సహకరించాలని ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ప్రిన్సిపల్ సెక్రటరీని కోరారు. ఐడిఎస్ఎంటి లే అవుట్‌లో కొన్ని ప్లాట్లు వేలం వేయకుండా ఖాళీగా ఉన్నాయని,



వాటిని వేలం వేసేందుకు అనుమతి ఇస్తే కార్పొరేషన్‌కు పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుందని వివరించారు. కార్పొరేషన్‌లో నెలకొని ఉన్న ఆర్థిక ఇబ్బందులు, ఇతర సమస్యలను కూడా ఎంపీ, మేయర్ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈవిషయంపై స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ఐడీఎస్ఎంటి ప్లాట్ల వేలానికి అసరమైన చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లకు సుమారు రూ.3500 కోట్ల హడ్కో రుణం మంజూరు కానుందని, అందులో ప్రకాశం జిల్లాకు సుమారు రూ.100కోట్ల వరకు కేటాయించే అవకాశం ఉందని తెలిపారు. ఒంగోలు కార్పొరేషన్‌లో నెలకొని ఉన్న ఆర్థిక ఇబ్బందులను తొలగించేందుకు సహకరిస్తామని హామి ఇచ్చారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాలు త్వరలోనే పూర్తి చేసి లబ్ధిదారులకు ఇస్తామని, ఐడిఎస్ఎంటి ప్లాట్ల వేలానికి సహకరిస్తామని, ప్లాట్ల వేలం ద్వారా వచ్చిన నిధులు కార్పొరేషన్ బిల్డింగ్ నిర్మాణానికి వినియోగించుకోవాలని మున్సిపల్ మంత్రి నారాయణ మేయర్ సుజాతకు సూచించారు. ఎంపీ, మేయర్ వెంట కార్పొరేటర్ శాండిల్యా కూడా ఉన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలి - జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా, నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కేంద్రాల్లో దేశభక్తి ఉట్టిపడేలా 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం ఒంగోలు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణలతో కలసి అధికారులతో సమావేశమై ఈ నెల 26వ తేదీన జరపనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సన్నాహక ఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్షించి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఏర్పాటు చేసే విధంగానే నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కేంద్రమైన మార్కాపురంలో కూడా ఈ నెల 26న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వేడుకల ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి వసతి, తాత్కాలిక మరుగు దొడ్ల ఏర్పాటు, సీటింగ్, బారీ కేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల విషయంలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేని రీతిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి అంతరాయం లేకుండా పటిష్టమైన పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వీలుగా వివిధ శాఖలతో సమన్వయం చేసుకుని ఆయా శాఖల వారీ శకటాల ఏర్పాటు ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. రెండు జిల్లాల్లో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా విజయవంతంగా నిర్వహించేలా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి, మార్కాపురం ఆర్డిఓలు ప్రసన్న లక్ష్మ, కేశవర్ధన్ రెడ్డి, శివరామిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి జాన్సన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు: గొట్టిపాటి లక్ష్మి

## - కూటమి పాలన ప్రగతికి నిదర్శనం
## - చంద్రబాబు పాలనలో ఏపికి జాతీయ గుర్తింపు
## - యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే ధ్యేయం



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని యువత యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్ సీఎం చంద్రబాబు అని దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి పాలనలో జరుగుతున్న ఆర్థిక, పారిశ్రామిక, సాంకేతిక మార్పులకు భారతదేశ స్థాయి గుర్తింపు రావటం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఏపీకి ఆయా రంగాల్లో జాతీయ స్థాయి గుర్తింపు రావటం చంద్రబాబు నాయుడి అనుభవానికి, పాలనాదక్షతకి నిదర్శనమని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన ప్రముఖ పత్రిక, ఇటీవల ప్రచురించిన కథనంలో ఆంధ్రప్రదేశ్‌లో "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" వేగంగా మెరుగవుతుందని విశ్లేషించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నూతన విధానాలు, పారదర్శక పాలన, పెట్టుబడుల సేద్యం, డిజిటల్ గవర్నెన్స్ వంటి రంగాలలో జరుగుతున్న వాస్తవ మార్పులను ఆ కథనం ప్రస్తావించిందని ఇది ఏపీలో కూటమి పాలన ప్రగతికి నిదర్శనం అని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌ను ఐటీ, ప్రపంచస్థాయి పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దిన దృష్టికి, ఇప్పుడు యువ నాయకుడు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో అదే దిశగా ఆంధ్రప్రదేశ్ తిరిగి దూసు కెళ్తోందని పేర్కొన్నారు. దేశీయ, అంతర్జాతీయ పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌ను ఉద్యోగ సృష్టి, పెట్టుబడులకు అనుకూలమైన, పారదర్శక పాలన కలిగిన రాష్ట్రంగా చూస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌ను మరింత శక్తివంతమైన ఆర్థిక కేంద్రంగా నిలబెట్టబోతున్నాయని తెలిపారు.

# బాపట్ల ఇంజినీరింగ్ కాలేజీలో మూడు రోజుల బూట్ క్యాంప్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజినీరింగ్ కాలేజ్ లో ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (iic), "సమస్య పరిష్కారం & ఆలోచన సృష్టి, అనే అంశంపై మూడు రోజుల బూట్‌క్యాంప్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనా విధానం, సమస్యలను గుర్తించి పరిష్కరించే నైపుణ్యాలు, మరియు నవోత్తేజ దృక్పథాన్ని పెంపొందించడమే ఈ బూట్‌క్యాంప్ యొక్క ప్రధాన లక్ష్యం.ఈ కార్యక్రమానికి ఇన్నోవేషన్ అంబాసడర్, iic కన్వీనర్ పి. మధుకుమార్ ముఖ్య వక్త గా పాల్గొని మాట్లాడుతూ, వాస్తవ జీవిత సమస్యలను గుర్తించి, వాటిని ప్రయోజనకరమైన, ఆచరణీయమైన పరిష్కారాలుగా మార్చడం ఎంత



ముఖ్యమో వివరించారు. యువత ఉద్యోగార్థులుగా కాకుండా, నవోత్తేజకులుగా, సమస్య పరిష్కారకులుగా ఎదగాలని సూచించారు.మొదటి రోజు సెషన్లలో సమస్యల గుర్తింపు, సృజనాత్మక ఆలోచనా పద్ధతులు, ఆలోచన సృష్టి ఫ్రేమ్‌వర్క్‌లు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చర్చలు, వాస్తవ ఉదాహరణలు, కార్యకలాపాల ఆధారిత శిక్షణ ద్వారా విద్యార్థులను చురుకుగా పాల్గొనేటట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల ఇంజినీరింగ్ కాలేజ్ iic బృందం అధ్యాపకులు, విద్యార్థి వాలంటీర్ల సహకారంతో సమర్థవంతంగా నిర్వహిస్తోంది. మిగిలిన రెండు రోజుల్లో ఆధునిక ఆలోచనా విధానాలు, పరిష్కారాల ప్రమాణీకరణ, ఇన్నోవేషన్ ఆధారిత విధానాలపై శిక్షణ ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమాలు యువతను ఉద్యోగార్థులుగా మాత్రమే కాకుండా, ఉద్యోగాలను సృష్టించే ఇన్నోవేటర్లు, ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి అని కళాశాల ప్రిన్సిపల్ డా రమాదేవి చెప్పారు. ఈ కార్యక్రమములో ఇన్నొవేషన్ కౌన్సిల్ మెంబర్స్ పాల్గొన్నారు .



## నేడు దివ్యాంగులందరూ కదలిరండి: గోగాన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మున్సిపల్ హైస్కూల్ లో నేడు జరుగుతున్న ఉపకరణాల క్యాంపుకు దివ్యాంగులు అన్నదమ్ములు అక్క చెల్లెలు పెద్ద వారందరూ కూడా రావాలని బావపురి దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు, జనసేన సైనికుడు గోగన ఆదిశేషు కోరారు. వారు మాట్లాడుతూ మీకు కావలసిన ఉపకరణాలు వీల్చరు సంఖకర్లు చెవిటి మూగ మిషన్లో బ్యాటరీ వాహనాలు బ్లైండ్ ట్రిక్స్ మోగా చెవుడు వారు చెవిటి మిషన్లో ఈ ఒక్క ఉపకారణాలన్నిటికీ అప్లికేషన్ పెట్టుకోవడం కోసం బాపట్ల నియో జకవర్గ పరిధిలో ఉన్న దివ్యాంగుల అందరూ కూడా ఈ ఒక్క అవకా శాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల శ్రీనివాస్ రెడ్డి. నవ్యాంధ్ర దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షుడు షేక్ కాలీషా, చిట్టిబాబు పాల్గొన్నారు.




## అమ్మవారి దేవస్థానంలో బహిరంగ వేలం పాటలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం రావూరిపేటలోని శ్రీ శ్రీ కనకనాగవరపమ్మ అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో వివిధ హక్కులకు సంబంధించి బహిరంగ వేలంపాటలు జనవరి 10, 2026 (శనివారం) ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఈవో పోతిని శ్రీనివాసరావు తెలిపారు.కొబ్బరికాయలు, పూజా ద్రవ్యాలు, శీతల పానీయాలు, టెంట్ హౌస్, వంటపాత్రలు, భక్తులు సమర్పించే చీరలు, తలనీలాలు తదితర హక్కులు వేలంపాట ద్వారా కేటాయించనున్నట్లు తెలిపారు. పాటలో పాల్గొనే వారు రూ.10,000 ధరావత్తు చెల్లించాలి.పాట దక్కిన వారు మొత్తం విలువలో నాలుగో వంతు వెంటనే చెల్లించాల్సి ఉండగా, మిగిలిన మొత్తాన్ని మూడు నెలలకోసారి చెల్లించాలి. హక్కుల గడువు ఫిబ్రవరి 1, 2026 నుంచి జనవరి 31, 2027 వరకు ఉంటుంది. వివరాలకు 94923 22032 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## పురపాలక సంఘ కార్యాలయంలో సంక్రాంతి వేడుకలు




బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో సంక్రాంతి పండుగను ముందుగానే ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించడం జరిగినది . గురువారం కార్యాలయ ప్రాంగణం మొత్తం రంగురంగుల ముగ్గులతో, సంప్రదాయ అలంకరణలతో, పండుగ కళతో ప్రత్యేకంగా వెలిగిపోయింది. ఈ సందర్భంగా మెప్మా విభాగం ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో రంగవల్లుల (ముగ్గుల) పోటీలు నిర్వహించగా,పెద్ద సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్ర దాయ శైలిలో, సృజనాత్మకతతో రూపొందించిన ముగ్గులు అందరినీ ఆకట్టుకుని, కార్యాలయ ప్రాంగణానికి ప్రత్యేక శోభను చేకూర్చాయి. ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి స్వయంగా బహుమతులు అందజేశారు. పుష్పాలు, వస్త్రాలు, రంగులతో బసవన్నలు సందర్శకులను ఆకర్షిస్తూ, గ్రామీణ సంప్రదాయ సంక్రాంతి వాతావరణాన్ని కార్యాలయంలోనే ఆవిష్కరించాయి. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు సంక్రాంతి సంప్రదాయానికి అనుగుణంగా సాంప్రదాయ పద్ధతిలో తీపి అన్నం (చక్కెర పొంగలి / పాయసం) వండి అందరకి అందించారు.ఈ కార్యక్రమంలో మేనేజరు మరియు రెవిన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్,పట్టణ ప్రణాళిక అధికారి సర్వేపల్లి మల్లికార్జున రావు,పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు ,సిటీ మిషన్ మేనేజర్ నర్రా సుబ్రమణ్యం ,సి.ఓ లు చేగుడి రావమ్మ ,వెనిగండ్ల విజయలక్ష్మి ,వి ఉషా రాణి ,బి.మేరీ కుమారి,దగ్గుమల్లి క్రాంతి కుమార్ ,అర్. పిలు,మెప్మా సిబ్బంది, పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొని సంక్రాంతి వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు.



## జిట్టాను పరామర్శిస్తున్న మందపాటి ఆంద్రేయ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన జిట్టా శ్రీనివాసరావును తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి గుంటూరు లో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది బాపట్ల చేరుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిట్టా శ్రీనివాసరావుని బాపట్ల భీమావారి పాలెం లోని జిట్టా నివాసం లో రాష్ట్ర నాటక కళా పరిషత్ కార్పొరేషన్ డైరెక్టర్ మందపాటి ఆంద్రేయ, ఏపీ బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చాపల సోమయ్య పరామర్శించారు. విజయవాడ లో ఆంధ్రప్రదేశ్ బెస్త సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి వెళ్లి తిరిగి బాపట్ల వస్తూ గాయాలు పాలైన జిట్టా త్వరగా కోలుకోవాలని, తిరిగి త్వరగా ప్రజాసేవలోకి రావాలని ఆంద్రేయ ఆకాంక్షించారు.




## దేశాయిపేట, రామన్నపేటల్లో ప్రకృతి వ్యవసాయ గ్రామసభలు

వేటపాలెం మేజర్ న్యూస్ : వేటపాలెం మండలంలోని దేశాయిపేట, రామన్నపేట పంచాయితీల్లో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు చేపట్టి రైతుల్లో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. గ్రామసభలో మండల వ్యవసాయ అధికారి సరిత మాట్లాడుతూ 202526 సంవత్సరానికి సంబంధించి ఈ పంచాయితీల్లో నేషనల్ మిషన్ ఆన్ న్యాచురల్ ఫార్మింగ్ (ఎన్‌ఎంఎంఎఫ్) కింద వార్షిక కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యతను రైతులు గుర్తించి, కార్యాచరణ ప్రణాళికలో తమ వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భారతి మాట్లాడుతూ వాతావరణం, భూమి, మానవ ఆరోగ్యం ప్రమాదకర స్థాయికి చేరాయని పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కార మార్గం ప్రకృతి వ్యవసాయమేనని, దీనివల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మనిషి ఆరోగ్యం కూడా కాపాడబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంలో ముందున్న రైతులను సన్మానించారు. ఏఈవో మున్నంగి జస్వంత్ ఇశ్రా, గోపి, వీఏఏలు వినయ్, సౌజన్యతో పాటు మండలంలోని ప్రకృతి వ్యవసాయ కేడర్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇన్నోవేషన్ ఐడియేషన్‌పై అవుట్ రీచ్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజినీరింగ్ కాలేజ్, ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (iic) ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం ఇన్నోవేషన్, ఐడియేషన్ అంశాలపై అవుట్‌రీచ్ కార్యక్రమం



బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది.ఈ కార్యక్రమానికి ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ ఎం. లెనిన్ బాబు ముఖ్య వక్త గా పాల్గొని, విద్యా రంగంలో నూతన ఆలోచనల ప్రాముఖ్యత, సమస్యల ఆధారిత ఆలోచనా విధానం, ఆవిష్కరణల ద్వారా బోధనా నాణ్యతను ఎలా మెరుగుపరచవచ్చో వివరించారు. అలాగే ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కన్వీనర్ పి. మధు కుమార్ మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలో ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించే విధానాలు, విద్యార్థుల్లో సృజనాత్మ కథను పెంపొందించే మార్గాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నుండి వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, ఐడియేషన్ పద్ధతులపై లోతైన అవగాహన పొందారు. కార్యక్రమం ఉపాధ్యాయులకు ఎంతో ప్రేరణనిచ్చిందని, భవిష్యత్తులో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడుతుందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.



## జనసేన మనోజ్‌కుమార్ నానమ్మ దశదినకర్మ

వేటపాలెం మేజర్ న్యూస్ : చీరాల నియోజకవర్గం జనసేన పార్టీ ఐటీ కోఆర్డినేటర్ భూపతి మనోజ్ కుమార్ నానమ్మ దశదినకర్మ కార్యక్రమం గురువారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఆర్కే నాయుడు, నూతక్కి రాకేష్, తోట అశోక్ చక్రవర్తి, గోకుల్ కిరణ్ తదితరులు హాజరై భూపతి మనోజ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సమయంలో కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టడానికి కృషి చేయాలి: సిడిపిఓ

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహాల రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అమర్తలూరు సెక్టార్ ప్రాజెక్ట్ సిడిపిఓ లక్ష్మీదేవి అన్నారు. గురువారం అమృతలూరు అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ లు విజయలక్ష్మి,నాంచారమ్మ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్వహణపై తల్లులకు అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సులో సిడిపిఓ మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు ప్రజలందరూ భాగస్వాములు కావాల న్నారు.బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను తల్లిదండ్రులు గ్రహించాల న్నారు. బాల్య వివాహాలు లేని సమాజం పురోగతిని సాధిస్తుందన్నారు.బాల్య వివాహాలు యుక్త భారత్ కార్యక్రమం పై వంద రోజుల ప్రచార కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలలోని నిర్వహిస్తున్నామన్నారు. కిశోర బాలికలపై దృష్టి సారించాలని మహిళ పోలీసుల సేవలను వినియోగిం చుకోవాలన్నారు. బాల్యవివాహాల నియంత్రణకు ప్రభుత్వం 31,39 జీవో ల ఉత్తర్వులు విడుదల చేసిందన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు




సూచనలు,సలహాలు అందిస్తున్నామన్నారు.అనంతరం పోస్టర్ లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్, అంగన్వాడి కార్యకర్త,తల్లులు పాల్గొన్నారు.




## ఎస్‌బిఎన్‌ఆర్‌ఎంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ఎస్‌బిఎన్ ఆర్‌ఎం పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ముందస్తుగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బందుగుల నారాయణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను, రైతన్నలు పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసే భోగి మంటలు, గొబ్బెమ్మలు, కనుమ పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గులు, గాలిపటాల పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం హెడ్మాస్టర్ బివి సుబ్బారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ రేవతిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంక్రాంతికి సంబంధించి హరిదాసు వేషధారణ, సంక్రాంతి నృత్యాలు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మన భూమి-మన హక్కు పాసు పుస్తకాల పంపిణీ



హనుమంతునిపాడు,మేజర్‌న్యూస్:మండల పరిధిలోని ఉమ్మనపల్లి పంచాయతీలోని ఏపీ అగ్రహారంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం గురువారం తాసిల్దార్ షేక్ నాగుల్ మీరా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ మీ భూమి-మీ హక్కు రాజముద్రతో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర యువ నాయకులు మువ్వా రంగసాయి, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, బిసి సెల్ అధ్యక్షులు కూరాకు బాల నారాయణ యాదవ్, మండల కార్యదర్శి మాలపాటి తిరుపతిరెడ్డి (సుమిత్ర మెష్), రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రీసర్వే పూర్తైన గ్రామాల్లో పట్టాదారు పాసు పుస్తకాలు



పామూరు, మేజర్‌న్యూస్: భూమిపై రైతుకు ఎలాంటి సందేహం లేకుండా సంపూర్ణ హక్కు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని భూవివాదాలకు శాశ్వతంగా చెక్ పెట్టే దిశగా విధానాలను కచ్చితంగా అమలు చేస్తున్నామని తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు అన్నారు. మండల పరిధిలోని కంబాల దిన్నెలో రీసర్వే పూర్తైన గ్రామాలకు చెందిన రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్, మన్నం రమణయ్య, చుంచు కొండయ్య, గొల్ల వీరబాబు, ఏలూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌ఎన్‌ఎల్ ఆఫర్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: బి.ఎస్.ఎన్.ఎల్.,4 జీ సిమ్ ఫ్రీగా తీసుకొని, ఒక్క రూపాయి రీఛార్జ్ తో 30 రోజులు, ప్రతి రోజు 2 జీ. బి నెట్ మరియు వాయిస్ కాల్స్ ఉపయోగించుకోవలసినదిగా జేటిఓ శివకృష్ణ తెలిపారు. చీమకుర్తి లోని బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీస్‌లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు ఇవ్వబడుతుందని డివిజనల్ ఇంజనీర్ ఎం. వీరాంజనేయులు తెలిపారు.

# పేదరిక నిర్మూలన ప్రతి ఒక్కరి లక్ష్యం: వెలుగు ఎపిఎం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సమాజంలో పేదరిక నిర్మూలన అదేవిధంగా గ్రామాల్లో మౌళిక వసతుల కల్పన అభివృద్ధి లక్ష్యంగా గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు, పొదుపు మహిళలు కృషి చేయాలని వెలుగు ఎపియం యం.లక్ష్మనారాయణ అన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై రెండవ విడత శిక్షణా కార్యక్రమంలో భాగంగా విఓఏలకు పొదుపు మహిళలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డ్వాక్రా సంఘాల మహిళలు గ్రామాల్లో మౌళిక




వసతులు కల్పించడానికి చేపట్టవలసిన అంశాలు అదేవిధంగా విద్య, వైద్యఆరోగ్యం, జీవనోపాధి, పరిశుభ్రత, పొదుపు సంఘాల బలోపేతం, మహిళల ఆర్థికాభివృద్ధి తదితర అంశాలపై చార్టుల ద్వారా గేమ్స్ ద్వారా వివరించి గ్రామాల అభివృద్ధి మౌళిక వసతుల కల్పనలో డ్వాక్రా మహిళలు పాల్గొని ప్రత్యేక కృషిచేయాలని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపియం లక్ష్మనారాయణ, వెలుగు సిసిలు యం.వి.నారాయణమ్మ, మస్తాన్ రెడ్డి, కాశయ్య, సిబ్బంది, విఓఏలు పాల్గొన్నారు.

# నేడు తెదేపాలోకి వాకా వెంకటరెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మర్రిపూడి మండల పరిషత్ అధ్యక్షుడు వాకా వెంకట్ రెడ్డి శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఆయన సైకిల్ ఎక్కాలని నిర్ణయించుకున్నారు. ఈ చేరికను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వాకా వెంకట్ రెడ్డి తన అనుచరులు, భారీ కార్యకర్తల బలగంతో కలిసి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలివెళ్లనున్నారు. అనంతరం అక్కడ నుండి నేరుగా మంగళగిరి పయనం కానున్నారు. టిడిపిలో వాకా వెంకట్ రెడ్డి చేరికతో పొదిలి, మర్రిపూడి మండలాల్లో రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారనున్నాయి. ఇప్పటికే పట్టణమంతా ఆయన చేరికను స్వాగతిస్తూ భారీగా ఫ్లెక్సీలు, బ్యానర్లు వెలిశాయి. ఒక బలమైన నేత పార్టీలో చేరుతుండటంతో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. కందుల నారాయణరెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకోవడమే తన ప్రధాన ఉద్దేశమని వాకా అనుచర వర్గం పేర్కొంటోంది.

# విద్యార్థుల భవిష్యత్‌కు విద్యే పునాది:ఎంపీడిఓ

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ రాజబాబు దిశానిర్దేశాల మేరకు అమలవుతున్న వన్ ఆఫీసర్ వన్ ఇన్స్టిట్యూషన్ కార్యక్రమంలో భాగంగా పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు పర్యవేక్షణ గురువారం నిర్వహించారు. ఎంపీడీవో మరియదాసు పాఠశాలను సందర్శించి, స్టడి వేళలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన విద్యే భవిష్యత్తును నిర్మించే ప్రధాన బలం అని పేర్కొన్నారు. పరీక్షలకు సిద్ధం కావడంలో క్రమశిక్షణ,సమయపాలన, ప్రణాళికాబద్ధమైన చదువు పద్ధతి ఎంత ముఖ్యమో అర్థమయ్యేలా వివరించారు.చదువులో ఎదురయ్యే సవాళ్లను ఎలా అధిగమించాలి, లక్ష్యాలను ఎలా నిర్ణయించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు



మార్గనిర్దేశం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంపీడీవో సందర్శనపై ఆనందం వ్యక్తం చేశారు. మండలంలో విద్యా ప్రమాణాల పెంపుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని విద్యార్థులు అభిప్రాయపడ్డారు.

# 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాలన్నీ స్వచ్ఛ గ్రామాలు

## ఎంపీడీవో కె.స్వరూపరాణి




పంగులూరు, మేజర్ న్యూస్: గ్రామాలన్నింటిని పరిశుభ్రంగా చేసి స్వచ్ఛ గ్రామాలుగా చేయడమే స్వచ్ఛ సంక్రాంతి లక్ష్యమని మండల అభివృద్ధి అధికారిని కే స్వరూప రాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమము శానిటేషన్ డ్రైవ్‌లో భాగముగా గ్రామ పంచాయితీ 15వ ఆర్థిక సంఘము నిధులతో గురువారం పంగులూరు మండలంలో ప్రారంభించడం జరిగిందని మండల అభివృద్ధి అధికారిని కె. స్వరూపరాణి తెలిపారు. మండలం కొండమూరు, కశ్యాపురం, తూర్పు తక్కెళ్ళపాడు, భగవాన్ రాజుపాలెం, జాగర్లమూడివారిపాలెం, మరియు తూర్పుకొప్పెరపాడు గ్రామ పంచాయతీలలో రోడ్ల వెంబడి చెత్త దిబ్బలను తొలగించడం, సైడ్ కాలువలలో పూడికతీత పనులు పారిశుద్ధ్య కార్మికులు చేపట్టడంతో గ్రామాలన్ని పరిశుభ్రమైన వాతావరణంతో అన్ని గ్రామాలను తీర్చిదిద్దారు.




## కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు



సూర్యప్రతినిధి, మార్కాపురం: మార్కాపురం జిల్లా మార్కాపురం పట్టణంలోని ఎస్టేట్ కాలనీలో పోలీసులు కఠినమైన కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. డ్రోన్ కెమెరాల సహాయంతో కాలనీ మొత్తం పర్యవేక్షిస్తూ ప్రతి సందేహాస్పద కదలికను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా మాదకద్రవ్యాల వినియోగం, రవాణా నివారణపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సర్కిల్ సీఐ సుబ్బారావు, పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. అక్రమ కార్యకలాపాలపై ఎలాంటి సహనం ఉండదని పోలీసులు హెచ్చరించారు.

## వివాహ వేడుకలో యస్‌టిఆర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగండ్ల గ్రామ పంచాయతీలో వేశపోగు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి వధూవరులను దీవించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య, మండల కార్యదర్శి మాలపాటి తిరుపతిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు మాలపాటి మనోహర్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలసాని కోటయ్య, సొసైటీ సింగిల్ విండో డైరెక్టర్ వేశపోగు రాజేష్, హనుమంతుని పాడు ఉపసర్పంచ్ కత్తి కిషోర్, నందనవనం ఫీల్డ్ అసిస్టెంట్ రావినూతల కిషోర్, మండల ఐటీడీపీ అధ్యక్షులు యేండ్లూరి అశోక్ పాల్గొన్నారు.